Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
30-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 19

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఐక్యత మన ఆయుధం..

## పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం.. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి

- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు.

- మిగతా 2వ పేజీలో






# తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

## పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట

- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం
- ఇన్నాళ్లూ అణిగిమణిగి ఉన్న శక్తులు ఆయన కుర్చీ దిగగానే రెచ్చిపోతున్నాయి
- ఢిల్లీ కీలుబొమ్మలు, గుజరాత్ గులాములతో ప్రమాదం పొంచి ఉంది
- కాంగ్రెస్ 420 హామీలు అమలయ్యేదాకా పోరుబాట
- 'దీక్షా దివస్'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు.**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు

మిగతా 2లో



# కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం

- అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు
- డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు..
- కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఆగ్రహం

2లో

# మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ



# నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

## హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- లక్షమంది రైతులు వస్తారని అంచనా
- సాంకేతిక కారణాలతో నిలిచిన రూ.2 లక్షలు.. ఆపై రుణమాఫీ నిధులు విడుదల చేసే అవకాశం
- రైతు భరోసాపైనా శుభవార్త చెబుతారని అన్నదాతల్లో ఆశలు



**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు చేపట్టిన రైతు పండుగ సదస్సుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.**

మహబూబ్‌నగర్: వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణ.. నూతన సాంకేతిక విధానాలు, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం అక్కడే మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాలొంటారు.సీఎం రేవంత్ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన స్వగృహం నుంచి బయలుదేరి రోడ్డు మార్గంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

మిగతా 2లో

# ప్రజల్లోకి వెళ్లనున్న జగన్

## సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు

- సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం
- పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే సమావేశం



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు..

# మహాయుతి నేతల కీలక సమావేశం రద్దు

- అసంతృప్తిలో షిండే వర్గం
- షిండేకు ఉపముఖ్యమంత్రిపై అసంతృప్తి

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక సమావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే మహాయుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం

2లో



# బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుంది

- బోనస్ తీసుకున్న రైతుల్లో ఆనందం
- రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం
- రైతులంటే అందరికీ దానం చేసే జాతి
- వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి
- రైతు పండుగ వేదికలో తుమ్మల నాగేశ్వరరావు

మిగతా 2లో




# మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్–నిజామాబాద్–మెదక్–ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు.జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించింది టీపీసీసీ.

# ఐక్యత మన ఆయుధం..

(మొదటి పేజీ తరువాయి)

కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

# మహాయుతి నేతల కీలక సమావేశం రద్దు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి%ూ% ఆదివారం నాటి మీటింగ్‌కు హాజరవుతారంటూ శివసేన నేతలు చెబుతున్నారు. అయితే షిండే ఇంకా అసంతృప్తితో ఉన్నారని పొలిటికల్ సర్కిల్‌లో రకరకాల చర్చలు వినిపిస్తున్నాయి. షిండే అలిగారని%ూ% ప్రభుత్వ ఏర్పాటు చర్యలపై ఆయన అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై ఎమ్మెల్యే, శివసేన అధికార ప్రతినిధి సంజయ్ శిర్సత్ కీలక వ్యాఖ్యలు చేశారు. షిండేకు ఉపముఖ్యమంత్రి పదవి తగదని%ూ% ఇదివరకే ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అది సరికాదంటూ సంజయ్ అనడం చర్చనీయాంశమైంది. ఇక కూటమిలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. కొన్ని మంత్రి పదవుల కేటాయింపు విషయంలో మిత్రపక్షాల మధ్య ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నట్లు తెలుస్తోంది. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా అజిత్ పవార్, షిండేలు పదవులు చేపట్టడం దాదాపు ఖరారు అయినట్లే కనిపిస్తుంది. కేబినెట్‌లో బీజేపీకి 22 బెర్త్‌లు, శివసేనకు 12, ఎన్‌సీపీకి 9 పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉంది. కీలక హోంశాఖను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే శివసేనకు పట్టణాభివృద్ధి, ప్రజాపనుల శాఖలు.. ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించే ఛాన్స్ ఉంది. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలోని మూడు రాజకీయ పార్టీల నాయకులు.. శివసేనకు చెందిన ఏక్ నాథ్ షిండే, బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ఢిల్లీ వెళ్లి వచ్చిన మర్నాడే షిండే అన్ని మీటింగ్స్ ను రద్దు చేసుకుని సొంతూరుకు వెళ్లడం గమనార్హం. ఢిల్లీలో వీరు బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా లతో చర్చలు జరిపారు. వచ్చే వారం ప్రారంభంలో ప్రమాణ స్వీకారం చేయబోయే కూటమిలోని మూడు పార్టీలకు ఇవ్వాల్సిన కేబినెట్ బెర్త్ లపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఢిల్లీలో అమిత్ షా సమక్షంలో కుదిరిన ఒప్పందం ప్రకారం.. బీజేపీకి ముఖ్యమంత్రి పదవి దక్కనుండగా, మహాయుతి కూటమిలోని శివసేన, ఎన్సీపీ (ఏపీ) లకు ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కుతాయి. ఈ ప్రతిపాదనకు అమిత్ షా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.

# నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో సాయంత్రం 3:30 గంటల వరకు మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌కు వస్తారు. సమీపంలోని రైతు పండుగ సదస్సుకు చేరుకొని స్టాళ్లను పరిశీలిస్తారు. అనంతరం నాలుగున్నర గంటలకు బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతోపాటు మరికొందరు మంత్రులు సైతం సదస్సుకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. బహిరంగసభ ముగిశాక సాయంత్రం ఆరుగంటలకు తిరుగు పయనమై హైదరాబాద్‌లోని తన నివాసానికి సీఎం చేరుకుంటారు.

**భారీగా రైతుల సమీకరణ..**

బహిరంగసభకు అధికార యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం రైతు పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి రైతులను సమీకరించే బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తీసుకున్నారు. మహబూబ్‌నగర్ రీజియన్ నుంచి ఆర్టీసీ 657 బస్సులను కేటాయించింది. వీటితోపాటు ప్రైవేట్ బస్సులు, జీబులు తదితర వాహనాల్లో రైతులు తరలిరానున్నారు. సుమారు లక్ష మంది వస్తారనే అంచనాతో బహిరంగసభకు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. అయితే సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాలేదు. ఈ మేరకు అధికారులు ఇప్పటికే సేకరించిన వివరాలతో జాబితా రూపొందించగా.. దీంతోపాటు రైతు భరోసా నిధుల విడుదలపై రైతు పండుగవేళ సీఎం శుభవార్త అందిస్తారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.2 లక్షలకు పైగా పంట రుణాలను మాఫీ చేస్తామని.. అయితే రూ.2 లక్షలు ప్రభుత్వమే చెల్లిస్తుందని.. మిగతా మొత్తాన్ని రైతులు భరించాలని ప్రజాప్రతినిధులు పలు సందర్భాల్లో చెప్పారు. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకు పైగా రుణాల మాఫీపై రేవంత్‌రెడ్డి ప్రకటన చేయొచ్చనే ఆకాంక్ష అన్నదాతల్లో వ్యక్తమవుతోంది.

# కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కళ్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై %ణూ% ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కళ్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కళ్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల %=ఔశ% తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.

## తెలంగాణ రాష్ట్ర సమితికి
# జన్మస్థలం కరీంనగర్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం
# దక్కుతుంది

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని స్టేట్? అగ్రికల్చర్? మినిస్టర్? తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు ఉందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమస్యలున్నాయని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో మహబూబ్‌నగర్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని, రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే జిల్లా మహబూబ్‌నగర్ కావాలని ఆకాంక్షించారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ.12 వేల నుంచి రూ.15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగిస్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయంగా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపించారు. అంతకముందు జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యానికి బోనస్ కచ్చితంగా ఇస్తామని డిసెంబరు 7లోగా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని, కేబినెట్ సబ్–కమిటీ రిపోర్ట్? వచ్చిన తర్వాత రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు ఆయా పార్టీలో అంతర్గత ఆధిపత్యం కోసమో అధికారంలోకి రావాలన్న ఆత్రుతలోనో రైతాంగాన్ని బలిపెట్టవద్దని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు.

# ప్రజల్లోకి వెళ్లనున్న జగన్



సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యటనలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమం చేస్తామని.. ఆ తర్వాత బూత్ కమిటీల నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రతి ఒక్కరికీ ఒక ఫేస్ బుక్, ఇన్‌స్టా, వాట్సప్ ఉండాలి. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలి. యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేయాలని జగన్ స్పష్టం చేశారు. సంవత్సరం పూర్తయ్యే సరికి గ్రామంలో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ప్రశ్నిస్తూ ప్రతి ఇంట్లోంచి వాయిస్ రావాలన్నారు. అది మనం చేస్తూ, మన కార్యకర్తలతో చేయించాలని సలహా ఇచ్చారు. సూపర్ సిక్స్ ఏమైంది? ఏమైంది సూపర్ సెవన్? మాకు చెప్పిన మాటలు ఏమయ్యాయి? అన్న దగ్గర నుంచి మొదలైన ప్రశ్నల వర్షం... ఏమైంది మా స్కూల్? ఏమైంది మా హాస్పిటల్? ఏమైంది మా పంటల కొనుగోలు పరిస్థితి? ఏమైంది మా ఆర్బీకే అన్నవరకు ప్రశ్నలు లేవాలని సూచించారు. ఇది జరగాలంటే మండల, మున్సిపాల్టీ వార్డు స్థాయిలో మీరు చాలా కీలకమైన పాత్ర పోషించాలి. మండలస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా మీరంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాతో పాటు మీరూ, నేనూ ఇద్దరం కలిసి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేయాలి. ఇది మన ఎజెండా. గతంలో మనకు 151 స్థానాలు వచ్చాయి. ఈ సారి తెలుగుదేశం పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కష్టాలుంటాయి, నష్టాలుంటాయని కేరెక్టర్, క్రెడిబులిటీ మనం పడేస్తే మరలా ఏరుకోవడం కష్టం. కష్టకాలంలో ఉన్నప్పుడే మనకు అదొక పరీక్ష అని పార్టీ నేతలకు సూచించారు.

# పెద్దపులి దాడిలో మహిళ మృతి



**ఆసిఫాబాద్, (క్రైమ్ మిర్రర్):** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధవులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డో్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు.

# పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

# ములుగులో ఉద్రిక్తత

## బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు



**ములుగు, (క్రైమ్ మిర్రర్):** ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

# పెరిగిన చలి తీవ్రత

## న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు


**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి



జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

## సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.

# గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.

# లగచర్ల భూసేకరణ నిలిపివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

# అదుపు తప్పి హైవే బ్రిడ్జి అంచుకు ఆర్‌టీసీ బస్సు

## ప్రయాణికులకు గాయాలు




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

## మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది.

క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4

శనివారం

30-11-2024

## ఎడిటోరియల్




# ధనిక దేశాల దురాశ... మొక్కుబడిగా 'కాప్' సదస్సులు

ప్రపంచ వాతావరణ సదస్సు కాప్-29 అజర్ బైజాన్‌లోని బాకులో జరిగింది. నవంబర్ 11-22 మధ్య జరగాల్సిన ఈ సదస్సును అంతర్గత విభేదాలు, వాగ్వివాదాల వల్ల రెండు రోజులు పొడిగించారు. అయినా వాతావరణ మార్పులను సమష్టిగా ఎదుర్కోవాలన్న లక్ష్యం నీరుగారిపోయిందని వర్ధమాన దేశాలు నిరసిస్తున్నాయి. గ్లోబల్ వార్మింగ్ అనేది, ఇంకేమాత్రమూ శీతల దేశాల శాస్త్రీయ చర్చలకో, ఎవరో కొందరు ÷-లకైమెట్ శాస్త్రవేత్తల హెచ్చరికలకో పరిమితమైనది కాదు. ఆ ఫలితాలను ఇప్పుడు స్వయానా అనుభవిస్తున్నాం. ఉత్తర భారతం లోనే కాదు, యూరోప్‌లో కూడా ఉష్ణోగ్రతల రికార్డులు బద్దలవుతున్నాయి. భూ ష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ తగ్గించాలనే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలను, 20 ఏళ్లకు లెక్కించి చెప్పాలనే సాంకేతిక కారణం పక్కన పెడితే, ఇప్పటికే 1.5 డిగ్రీల మార్కును దాటేశాము. వాతావరణ మార్పుల తీవ్రత వల్ల చాలా ప్రాంతాలు నివాసయోగం కాకుండా పోతున్నాయి. వాతావరణ విపరీతాల వల్ల దిగువ ప్రాంతాలే కాక, అన్ని ప్రాంతాలకూ తీవ్రమైన నష్టం జరుగుతోంది. చరిత్రలో ఒక లక్షా 25 వేల సంవత్సరాలకు ముందు మనుషులు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఆఫ్రికాను వదిలి యురేషియాకు పోతున్న సందర్భం అది. ఇప్పుడు మళ్లీ ఈ వాతావరణ అస్థిరతలు ఎక్కడికి దారితీస్తాయో, అర్థం కాని పరిస్థితి ఉంది. ధనిక దేశాలు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను దీర్ఘకాలంగా వాడుతున్నాయి. ఇది భూగోళం వేడెక్కడానికి కారణమవుతోంది. దీనివల్ల సముద్రాలు పొంగి ద్వీపదేశాలు ముంపునకు గురవుతున్నాయి. అవి క్రమంగా అదృశ్యమయ్యే ప్రమాదముంది. వాతావరణ మార్పులు తెచ్చిపెడుతున్న వరదలు, తుపానులు, అనావృష్టి వంటివి పేద దేశాలను ఎక్కువగా నష్టపరుస్తున్నాయి. ఈ నష్టాలకు పరిహార నిధిని ఏర్పాటు చేస్తారనీ, దాని పరిమాణాన్ని కాప్-29లో నిర్ణయిస్తారని ఆశించారు. భూతాపానికి దారితీస్తున్న కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కొత్త మార్గాలను గుర్తిస్తారనీ భావించారు. భూఉష్ణోగ్రత పెరుగుదల 2030కల్లా 1.5డిగ్రీల సెల్సియస్ ను చేరుకుని, ఆపైన మించిపోవచ్చని ఐరాస అనుబంధ సంస్థ యూఎన్ఈపీ తాజా నివేదిక హెచ్చరించింది, దీన్ని నివారించడానికి కాప్-29 దిశానిర్దేశర చేస్తుందని అందరూ విశ్వసించారు. వాతావరణ మార్పుల నిరోధానికి గతంలో క్యోటో, పారిస్, గ్లాస్గో, దుబాయ్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాల అమలుకు కాప్-29 గట్టి చర్యలు తీసుకొంటుందనీ భావించారు. భూతాపానికి బాధ్యులైన సంపన్న దేశాలు మరింత ఎక్కువ బాధ్యత తీసుకుని శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించాలనే డిమాండ్ ఉంది. వాతావరణ మార్పుల వల్ల నష్టపోతున్న తమకు భారీగా ఆర్థిక సాయం చేయాలనీ పేద దేశాలు కోరుతున్నాయి. ఇందుకోసం కాప్-29 సదస్సులో ఎక్కువ నిధులిస్తూ నూతన సమష్టి పరిమాణాత్మక లక్ష్యాల నిర్దేశర జరుగుతుందని ఆశించారు. తీరా కేటాయింపులను చూసి వర్ధమాన దేశాలు పెదవి విరిచాయి. తీవ్ర నిరసననూ తెలిపాయి. సంపన్న దేశాలు తమ కష్టనష్టాలను పట్టించుకోకుండా తోచినంత విదిలిస్తున్నాయని అవి మండిపడుతున్నాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఏటా 1.3లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక సాయం అవసరమని పేద దేశాలు స్పష్టంచేస్తున్నాయి. కానీ, కాప్-29లో ధనిక దేశాలు 30 వేల కోట్ల డాలర్లతో సరిపెట్టాయి. అది కూడా 2035 నుంచి అందిస్తామని మెలిక పెట్టాయి. ఇది అరకొర మొత్తమేనని భారత్ సైతం గట్టిగా నిరసించింది. నైజీరియా, క్యూబా, బొలీవియా, చిన్న ద్వీప రాజ్యాల సంఘం, ఆఫ్రికా గ్రూపు, అల్పాదాయ దేశాల సంఘం కూడా నిరసన గళం విప్పాయి. సంపన్న రాజ్యమైన కెనడా కూడా పేద దేశాలతో గొంతు కలపడం విశేషం. వాతావరణ ÷నాన్స్ సమస్య ఇకముందూ రగులుతూనే ఉండే అవకాశం కనిపిస్తోంది. సంపన్న దేశాలు 2020 నుంచి వాతావరణ ÷నాన్స్ కింద ఏటా 10 వేల కోట్ల డాలర్లు ఇస్తామని వాగ్దానం చేశాయి. 2022లో సదరు లక్ష్యాన్ని అందుకున్న ఆ దేశాలు 2025 వరకు దీన్ని కొనసాగిస్తామన్నాయి. ఇప్పుడు తమ సాయాన్ని 30వేల కోట్ల డాలర్లకు పెంచుతున్నామనీ, అదీ ఉదారంగా ఇస్తున్నదేనని వాదిస్తున్నాయి. వాస్తవానికి 2030కల్లా 50వేల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని అవి మొదట్లో ప్రతిపాదించాయి. అది చివరికి 30వేల కోట్ల డాలర్లకు తగ్గింది. వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే కాప్-30 సభలో వార్షిక వాతావరణ ÷నాన్స్‌ను 1.3లక్షల కోట్ల డాలర్లకు పెంచే విషయం పరిశీలిస్తామన్న మాటతో సరిపెట్టేశారు. వాతావరణ వైపరీత్యాలతో 2049 నాటికి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఏటా 19 నుంచి 59 లక్షల కోట్ల డాలర్ల మేర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు మాసాల్లో కేవలం రెండు తుపాన్లతో అమెరికాకు 10వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. 2023లో చైనా ప్రకృతి ఉత్పాతాలతో 4200 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. పేద దేశాల సంగతి చెప్పనవసరమే లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పేద దేశాలకు ఆర్థిక సాయం కోసం 72 కోట్ల డాలర్లతో నష్టనివారణ నిధిని ఏర్పాటు చేయాలని కాప్-29 నిశ్చయించింది. ఇది ఏ మూలకూ సరిపోదు. మెరికా 1.75 కోట్ల డాలర్లను నిధికి అందిస్తానని వాగ్దానం చేసింది. అయితే, వాతావరణ మార్పులు బూటకమని వాదించే ట్రంప్ ప్రభుత్వం రానుంది.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీలను తరిమివేసే విద్వేష క్రీడ!

**ఈ ఏడాది జులైలో ప్రధాని షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన నాటి నుంచి బంగ్లాదేశ్ లోని హిందూ మైనార్టీలు లక్ష్యంగా తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. హసీనాను దించివేసే క్రమంలో మొదలైన అల్లర్లు, దారుణాలు పెరుగుతున్నాయే కానీ తగ్గ లేదు. హిందవులు లక్ష్యంగా ఈ అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీల దుస్థితికి తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్నిఅవమానించారంటూ దేశద్రోహ నేరం మోపారు. ఆయనను అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా కస్టడీకి పంపారు.**




అంతేకాదు, అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం(ఇస్కాన్)పై నిషేధం విధించనున్నట్టు బంగ్లా సర్కార్ ప్రకటించింది. ప్రస్తుతం ఆ పక్రియ కొనసాగుతోందని అటార్నీ జనరల్(ఏజీ) వెల్లడించారు. ప్రభుత్వం ఇస్కాన్ ని మత సంస్థగా పేర్కొంది. చిన్మయ్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన తీవ్ర దుమారం రేపుతోంది. ఇస్లాం అధికారిక మతమైనా, లౌకికవాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం ఎప్పుడో మానేసింది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ అభివర్ణించడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం బుద్ధిలేని పని. మరోవైపు, చిన్మయ్ అరెస్టును భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్‌ను తలపిస్తోందని అధికార బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ÷-రస్తుతం బంగ్లాదేశ్‌లోభారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచే కార్యక్రమం నడుస్తోంది. తీవ్రవాద శక్తులను ప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచక రాజ్యంగా మారుస్తున్నా యన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకు కారణమని చెప్పాలి. హిందూ, బౌద్ధ దేవాలయాలపై దాడులు తరచూ జరుగుతున్నాయి. దేశంలో ఏదో ఒక చోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా రాజీనామా అనంతరం.. గతంలో నిషేధానికి గురైన 'బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ' వంటి తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ శూన్యత ఏర్పడింది. అదే సమయంలో తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిలో విదేశీ జోక్యం ఉందనే వారి వాదనను కొట్టిపారేయలేము. ఢాకాలోని పాక్ రాయబార సంస్థ ముందు చోటుచేసుకుంటున్న కార్యకలాపాలు ఇందుకు ఉదాహరణ. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందనేది బహిరంగ రహస్యం. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే కుట్ర దీని వెనక ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామీ ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు, పార్లమెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది.

మరోవైపు, జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఆఫ్ఘనిస్తాన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా ? పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ధి పొందాలని అమెరికా భావించింది. హసీనా సర్కార్ అందుకు ఒప్పుకోకపోవటంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలవడం బంగ్లాకు చెడు పరిణాయం. మధ్యంతర సర్కార్ సారథి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ కు ట్రంప్ ద్వేషి గా పేరుంది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారనే వాదన కూడా ఉంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతానికి పడిపోయారనే వాస్తవం అక్కడ జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. ప్రాణ భయంతో బతుకుతున్నఅక్కడి హిందువులను కాపాడేందుకు భారత ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరిం చాల్సివుంది. కేవలం మాటలకు పరిమితం కాకుండా చేయగలిగినదంతా చేయాలి. యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి. మంచు మాటున మహా కాలుష్యం

## ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రధాన సమస్య వాయు కాలుష్యం

మన దేశంలోని అనేక పట్టణాలు ప్రాంతాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. ఆంధ్రా కాశ్మీర్‌గా కనువిందు చేసే చింతపల్లి, లంబసింగి ప్రాంతాలు దట్టమైన పొగమంచు పొరలచాటున కనిపించే అందమైన పర్వతాలు, లోయలు కాశ్మీర్‌ను తలపిస్తాయి. ఆహ్లాదకరంగా కనిపించే దట్టమైన పొగమంచు మాటున కనిపించని కాలుష్యం కాచుకొని వుంటోంది. అటు కాలుష్యం? ఇటు పొగమంచుతో దేశంలోని చాలా నగరాలు ఢిల్లీ బాటలో పయనిస్తున్నాయి. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దేశంలోని మహానగరాల గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నిర్దిష్ట ప్రణాళికలు లేవు. పెరుగుతున్న చలి తీవ్రత, పొగమంచుకు వాయు కాలుష్యం తోడై? మరింత ప్రమాదకరంగా మారుతున్నది. రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత పెరుగుతుందని, సాధారణం కంటే అధికంగా వుంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ? కాలుష్య కోరల్లో విలవిలలాడుతోంది. వాతావరణ కాలుష్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 70 లక్షల మందికి పైగా మరణిస్తున్నారని, ఈ సంఖ్య భారత్‌లో 16 లక్షలకు పైగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. వాయు కాలుష్యం నేరుగా వయస్సుపైనా ప్రభావం చూపుతోందని మరో అధ్యయనం చెబుతోంది. చలి తీవ్రత క్రమేపీ పెరిగి, ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవిస్తున్నాయి. ఇది కేవలం అసౌకర్యానికి సంబంధించిన విషయం కాదు. మానవ ఆరోగ్యానికి వినాశకరమైన పరిణామాలను కలిగించే అంశంగా చూడాలి. గాలిలో పెరిగిన కాలుష్యం? అనారోగ్యానికి కారణమౌతోంది. ప్రత్యేకించి వృద్ధులు, చిన్నపిల్లలు, ఇప్పటికే శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మరింత ప్రమాదకరం. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలు వుంటాయని, తగిన జాగ్రత్తలు అవసరమని వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్నవారు ఈ సీజన్‌లో జాగ్రత్తగా వుండాలని వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరిస్తోంది. గాలి కాలుష్యంవల్ల న్యుమోనియా కేసులు పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'చలి అనేది శారీరక సమస్య మాత్రమే కాదు, మానసిక, శారీరక భావోద్వేగ సమస్య కూడా' అంటారో మానసిక శాస్త్రవేత్త. మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి రమణీయంగా, ఆహ్లాదకరంగానే వుంటుంది. దాని వెనుక పొంచివున్న కాలుష్యం, పొగమంచు, చలి తీవ్రత మనిషికే కాదు, జంతువులకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. దీన్ని ఈ రుతువులో వచ్చే చిన్న సమస్యగా కాకుండా? ప్రజల ఆరోగ్య సమస్యగా భావించి, ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలి.

# ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన ÷టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు. అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బుల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది. అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది అవకాశంగా మారింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా మద్దతుతో లెబనాన్‌లో స్వేచ్ఛగా సైనిక చర్య తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని నెతన్యాహు అన్నారు. ' ఒప్పందాన్ని ఉల్లంఘించి, హిజ్బొల్లా ఆయుధాలు పొందడానికి ప్రయత్నిస్తే.. మేం దాడి చేస్తాం. సరిహద్దుల్లో ఉగ్రవాద కేంద్రాలను పునర్నిర్మిస్తే దాడులు చేస్తాం. అది రాకెట్లను ప్రయోగించినా, సొరంగాలు తవ్వినా, రాకెట్లతో ట్రక్కులను తీసుకువచ్చినా దాడి చేస్తాం' అని ఆయన అన్నారు. 'హిజ్బొల్లా లేదా మరెవరైనా ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్‌కు ముప్పు తలబెడితే అంతర్జాతీయ చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది' అని బైడెన్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. ఈ ఒప్పందం లెబనాన్ సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుందని కూడా ఆయన అన్నారు.



# సంహకార సంఘంలో రైతు పండుగ

**చండూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ %డ% ఎన్డీసీసిబి డైరెక్టర్ కోడి సుష్మా నేతృత్వంలో రైతు పండుగ సందర్భంగా రైతు సేవా సహకార సంఘం చండూరులో తేదీ 28.11.2024 నుండి 30.11.2024 రైతు పండగ నిర్వహించడం జరుగుతున్నది.ఈ సందర్భంగా శు క్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ సంఘంలో 280 మంది అర్హులైన రైతులకు గాను రూపాయలు ఒక కోటి తొంభై లక్షలు రుణమాఫీ అవడం జరిగినది .మిగతా రూపాయలు వ్యవసాయ అధికారుల చేసిన కుటుంబ నిర్ధారణలో 2 లక్షలకు పైబడి ఉన్న రుణాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉన్నది .తెలంగాణ ప్రభుత్వము సన్నాల గాను వడ్లు కొనుగోలు కింటాకు 500 బోనసు ఇవ్వడం ద్వారా రైతులకు మేలు చేయడం జరుగుతున్నది .రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి 15000 చెల్లింపు ,మరియు కవులు రైతులకు 12000 చెల్లించటం ద్వారా రైతులకు పెట్టుబడికి ఎంతో మేలు జరుగుతున్నది .అంతేకాకుండా రైతు బీమా ద్వారా పంట నష్టపోయిన రైతులకు బ్యాంక్ ఖాతా ద్వారా 30 రోజుల్లో బీమా డబ్బులు బదిలీ చేయడం జరుగుతున్నది .వ్యవసాయానికి అవసరమైన వస్తువులు కొనుగోలుపై



మరియు వ్యవసాయ ఉత్పాదిక్కాలపై దిగుమతి జీఎస్టీ తొలగించి రైతులకు ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతున్నది ,మరియు వానాకాలం సీజన్ సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొంగోలు కేంద్రాల ద్వారా మండలం లో ఇప్పటి వరకు 25000 క్వింటాల్ల ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరిగింది .రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు మరియు విత్తనాలు మా సంఘం నందు ఎల్లప్పుడు అందుబాటులో కలవు .తేదీ 30-11-2024 జరిగే రైతు పండుగ మహాసభ స్థలం అమిస్తాపూర్ జిల్లామహబూబ్ నగర్ నందు రైతులు అందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని రైతులను కోరారు .ఈ రైతు పండగ సమావేశంలో ఎఫ్.ఎస్.సి.ఎస్ చండూరు ఉపాధ్యక్షుడు %&% గౌరవ పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రకు టీజేఎస్ యూత్ విభాగం సంఘీభావం

### టీజేఎస్ యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో సంఘీభావం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ చేపట్టిన పాదయాత్ర సూర్యాపేట నుండి ప్రారంభించి భద్రాచలం వెళు తుండగా ఖమ్మంలో టీజేఎస్ యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భట్టు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు పెన్షన్ వెంటనే అందించాలని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులకు విద్యా ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామా అంజిరెడ్డి భూక్య అమృన్ నాయక్ గోపి రెహమాన్ సమస్య శ్రీనివాస్ రెడ్డి గంగయ్య రాములు జలంధర్ ప్రసాదు టీజేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేను ముందుంటా...

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ, క్రైమ్ మిర్రర్ :** జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఆయన నివాసం లో కలిశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి లను గుత్తా సుఖేందర్ రెడ్డి సన్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై ప్రభుత్వం పలుమార్గాలను అన్వేషిస్తుందని.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తగిన విధంగా న్యాయ సలహాలు తీసుకొని ముందుకు పోతుందని మండలి చైర్మన్ తెలిపారు. జర్నలిస్టులకు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు దోసపాటి సత్యనారాయణ, ఎం యాదగిరి, మదనాచారి, సయ్యద్, రామకృష్ణ, ఉపేందర్, మల్లేష్, కంది శ్రీనివాస్, భాస్కర్, రవీందర్ రెడ్డి, అశోక్, చాంద్, రాంప్రసాద్, బజరంగ్ ప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.

# ఎస్సీలను విడతీయాలని చూస్తే సహించేది లేదు.. :గోలి

**నల్గొండ, క్రైమ్ మిర్రర్:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా ఆధ్వరంలో ఈరోజు నల్లగొండ జిల్లా పరిషత్ విశ్రాంతి భవనంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా చైర్మన్ గోలి సైదులు పాల్గొని రాజ్యాంగానికి విరుద్ధంగా ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సూచనలు వ్యతిరేకిస్తూ జరిగిన కార్యక్రమాలలో భాగంగా డిసెంబరు ఒకటవ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో లో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుంది. ఈ బహిరంగ సింహ గర్జన సభకు తెలంగాణలో 30 లక్షల పైచిలుకు మాల జనాభా పాల్గొనబోతుంది. కాబట్టి ప్రతి ఒక్క గ్రామం నుండి మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాలల సింహగర్జన విజయవంతం చేయవలసిన అవసరమైన ఎంతైనా ఉంది,ఎందుకంటే మనువాద ప్రభుత్వాలు దళితులను విడదీయడానికి ఎస్సీల మధ్య విభేదాలు సృష్టించి ఓటు బ్యాంకుకు వాడుకుని ఇప్పటివరకు పబ్బం గడుపుకుంటున్న సందర్భాలు కనబడుతున్నాయి. మనువాదులు సుప్రీంకోర్టులో జడ్జిల పేరుతో విడదీసి పబ్బం గడుపుకుంటుంది.రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ మాత్రమే చేయాలని ఇష్టం వచ్చినట్టు చేయకుండా మనువాద పార్టీలకు బుద్ధి వచ్చే విధంగా ఈ మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి కనుక భవిష్యత్ కాలంలో 341 ఆర్టికల్ని టచ్ చేయాలంటే రాజకీయ నాయకులకు వెన్నులో వణుకు పుట్టే విధంగా ఉండాలని లేదంటే మాలల



భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారవుతుందన్న విషయాన్ని హెచ్చరిస్తూ ఉన్నాము కనుక మాల మాల ఉప కులాలు ఉద్యోగులు కవులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్లు రేకల సైదులు, బోగరి విజయ్ కుమార్, తెలగమల్ల యాదగిరి, రవ్వ యాదగిరి, మేకల కృష్ణయ్య, కోరే రవి తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్1నుండి కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం పై శు క్రవారం నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్ మాట్లాడుతూ డిసెంబర్ 2నుంచి 15 వరకు ఆశా కార్యకర్త ప్రతి రోజు ఇంటింకి వెళ్లి శరీరం పైన స్పర్శ లేని మచ్చలు మొద్దు బారిన మచ్చలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకోవాలి . మచ్చలు ఉన్న వ్యక్తిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిన్ని, శ్రీలక్ష్మి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఎమ్మార్పీఎస్ చండూరు మండల నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. కస్తాల గ్రామానికి చెందిన ఆకరపు యేసుని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగకు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగకు మరియు వివిధ గ్రామశాఖ అధ్యక్షులకు ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## వచ్చేనెల 6 వరకు పింఛన్ల పంపిణీ

**నల్గొండ, క్రైమ్ మిర్రర్:** ఆసరా పింఛన్లను ఈనెల 29 నుంచి వచ్చేనెల 6 వరకు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్య దళారులను నమ్మవద్దని నేరుగా వెళ్లి పింఛన్ తీసుకోవాలని సూచించారు.

## జడ్సీ ఆదేశాల మేరకు రహదారి పరిశీలన



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి జోన్ శేరిలింగంపల్లి సర్కిల్ నల్లగండ్ల హుడా లే ఔట్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు రాక్ గార్డెన్ రహదారిని పరిశీలించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు శు క్రవారం సర్కిల్ ఇంజనీర్ విభాగానికి చెందిన అధికారుల బృందం రోడ్డును పరిశీలించింది. శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ విలాక్షి ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ విభాగపు అధికారులు రహదారి స్థితిగతులను అంచనా వేశారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు రోడ్డు దెబ్బతినడం, రహదారి మధ్యలో మట్టి వల్ల పడుతున్న సమస్యలను వారు సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హుడా కాలనీ లే ఔట్ రహదారి 100 ఫిట్ల రోడ్డు అయినప్పటికీ.. రహదారి సరిగా లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను ఇంజినీరింగ్ బృందానికి తెలియజేశారు. ఈ సందర్భంగా డీఈ విలాక్షి మాట్లాడుతూ..రాక్ గార్డెన్ రహదారి మరమ్మత్తులపై జడ్సీ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక కేర్ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విలాక్షితో పాటు ఏఈ రషీద్,వర్క్ ఇన్స్ పెక్టర్ లక్ష్మణ్,నల్లగండ్ల హుడా కాలనీవాసులు ఉన్నారు.

# దీక్షా దివస్ లో గందరగోళం...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కేసీఆర్ సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ లో గందరగోళం ఏర్పడింది.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తన ప్రసంగం ప్రారంభంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేరు ఎక్కడ కూడా ప్రస్తావించకపోవడంతో కొడంగల్ బిఆర్ఎస్ కార్యకర్తలు ఎదురుతిరిగారు. జై తెలంగాణ అంటూ నినాదాలు చేసుకుంటూ స్టేజ్ దగ్గరికి వచ్చి ఆనంద్ పై విరుచుకు పడ్డారు.



దుద్యాల రైతుల కోసం జైలుకు వెళ్లిన మా నాయకుడిని విస్మరిస్తారా..? మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కార్యకర్తలను లెక్కచేయడం లేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వెంటనే క్షమాపణ చెప్పాలని కోరడంతో వెనక్కి తాగిన ఆనంద్, ముందుగా స్టేజిపై ఉన్న నాయకుల పేర్లు మాత్రమే పిలవడం జరిగిందని, నరేందర్ రెడ్డి గురించి చివరలో చెబుదాం అనుకున్నానని అన్నారు. ఈ విషయంలో మీరు ఇబ్బంది పడి ఉంటే నన్ను క్షమించాలని కోరారు. దాంతో సమస్య సద్దుమణిగింది.

## ఫార్మా విలేజ్ కాదు.. మల్టి పర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్..!: జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలంలోని పోలేపల్లి, హకీంపేట్, లగచెర్ల గ్రామాలలో మల్టి పర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ నెలకొల్పుటకు గాను టిజిఐఐసి వారి ప్రతిపాదనల మేరకు సబ్ కలెక్టర్ తాండూర్ డివిజన్ ను భూసేకరణ అధికారిగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా, పై 3 గ్రామాల పరిధిలో మల్టి పర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్, టిజిఐఐసి డిపార్ట్మెంట్ ద్వారా నెలకొల్పుటకు గాను గెజిట్ నోటిఫికేషన్ ను సబ్ కలెక్టర్ అండ్ భూసేకరణ అధికారి, తాండూరు డివిజన్ వారు జారీ చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇదిలా ఉంటే లగచర్లలో కలెక్టర్ పై జరిగిన దాడి ఘటన అనంతరం, స్థానిక రైతుల అభిప్రాయం మేరకు ఫార్మా విలేజ్ ని ఉపసంహరించుకున్న ప్రభుత్వం, దాని స్థానంలో మల్టి పర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ ను ఏర్పాటు చేయనుంది.



## నకిలీ పోలీసుల అటకట్టించిన

# అదిబట్ల పోలీసులు

### ఈజీ మనీకి అలవాటుపడ్డ ఎం బీబీఎస్ డాక్టర్ దన్ రాజ్

### ఓ బట్టల వ్యాపారిని కిడ్నాప్ చేసిన దుండగులు

### బాధితుని ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అదిబట్ల పోలీసులు

### నిదితులను అదుపులో తీసుకోని రిమాండుకు తరలింపు

### వివరాలను వెల్లడించిన మహేశ్వరం డిసిపీ సునీతా రెడ్డి






**(మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఈజీ మనీకి అలవాటుపడి ప్రక్కా ప్లాన్ ప్రకారమే సినీ ఫక్కి మాదిరిగానే కిడ్నాప్ కు ప్లాన్ వేసిన దుండగులు కిడ్నాప్ కు పాల్పడిన ఐదుగురి నింధితుల అరెస్ట్,రిమాండ్ కు తరలించిన అదిబట్ల పోలీసులు. ఇందులో ప్రధాన నిందితుడు ఎం బిబి ఎస్ డాక్టర్ స్పోర్ట్స్ మెన్,గా ఉన్న కొరివి ధనరాజ్ ఈజి మనీకి అలవాటు పడి ఆన్లైన్ లో పోలీసు యూనిఫాం పిస్టల్ ను కొనుగోలు చేసి రంగంలోకి దిగాడు. నిందితుల నుండీ ఓ పిస్టల్,పోలీసు యూనిఫాం,రెండూ కత్తులు, మూడు కోట్ల విలువ గల భూ ల్యాండ్ పత్రాలు ఏడు సెల్ ఫోన్స్,ఓ కారు స్వాదీనం చేసుకున్నారు.వ్యసనాలకు బానిసై మోసాలకు పాల్పడుతు ఓ బట్టల వ్యాపారి నీ కిడ్నాప్ చేసీ బయ బ్రాంతులకు గురి చేసీ భూమి పేపర్ ల పై సంతకాలు పెట్టించిన ప్రధాన నిందితుడు ధనరాజ్.పూర్తి వివరాలు వెల్లడించిన మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 23 న ఓ బట్టల వ్యాపారి రచ్చ నారాయణ(వ్యాపారిని) ఓ మహిళ నుండీ వెంచర్ లో ప్లాట్లు అమ్ముతామంటూ ఫోన్ కాల్ వచ్చింది.ప్లాటు కొనుగోలు చేయడానికి వచ్చిన నారాయణ కదలికలకు పరిశీలించిన దనరాజ్ టీం, నారాయణ ను బెదిరించి తలకు తుపాకీ పెట్టి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పిర్యాదు చేసాడు.విలువైన డాక్యుమెంట్ల పై సంతకాలు తీసుకొని సుమారుగా 11 కిలోమీటర్లు త్రిప్పుతూ ఔటర్ రింగ్ రోడ్ వద్ద వ్యాపారిని నారాయణ ను వదిలేసిన ధనారాజ్ టీం.నిందితుల వద్ద నుండీ కత్తులు భూమికి సంబంధించిన బండ్ పేపర్లను,పిస్టల్, పోలీసు యూనిఫాం,ఓ కారు సెల్ ఫోన్స్ లను స్వాదీనం చేసుకుని ఈ రోజు నిందితులను అరెస్ట్ చేసి మీడియ సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి పూర్తి వివరాలను పరిశీలించారు,అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించారు ఈ కార్యక్రంలో మహేశ్వరం డీసీపి సునీత రెడ్డి, ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





**ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సి ఐ రాంనర్సింహారెడ్డి బ్యాంకులను సందర్శించి బ్యాంకు ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించినారు...!**

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలంలోని బ్యాంకులను సందర్శించి బ్యాంకు ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించినారు, అంతేకాకుండా బ్యాంకు సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచనలు చెప్పి, బ్యాంకులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు రాత్రి సమయంలో బ్యాంకు భద్రతకు సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై సతీష్ బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## జగిత్యాల డి ఎస్పి. డి.రఘు చందర్ మల్లన్న పేట గుడిని సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు...!



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** డిసెంబర్ మొదటి వారంలో జరగనున్నగొల్లపల్లి మండలం మల్లన్న పేటలోని మల్లన్న జాతర సందర్భంగా డిఎస్పి డి.రఘు చందర్ మల్లన్న పేట గుడిని సందర్శించి భద్రత ఏర్పాట్లను, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మరియు ఎటువంటి దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి , అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు కాబట్టి పార్కింగ్ స్థలాలను గుర్తించి వాటి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించినారు. ఇట్టి సందర్శనలో ధర్మపురి సీఐ ఎ.నరసింహారెడ్డి.గొల్లపల్లి ఎస్సై సతీష్, బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఇఓ విక్రమ్ ఆలయ కమిటీ ట్రస్టీ శాంతయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ పోటీలో జిల్లా స్థాయికి సెలెక్ట్ అయిన గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని కే. హన్సిక ను ప్రిన్సిపల్ సుంకరి రవి అభినందించారు...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మ్యాథమెటిక్స్ పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి సెలెక్ట్ అయిన మోడల్ స్కూల్ విద్యార్థిని. వచ్చే నెలలో జరగబోయే మ్యాథమెటిక్స్ డే సందర్భంగా, తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం (TMF%) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ పోటీలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గొల్లపల్లి మండలం మోడల్ స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని కే. హన్సిక,మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయికి సెలెక్ట్ అయింది. మోడల్ స్కూల్ కు నూతనంగా వచ్చిన ప్రిన్సిపల్ సుంకరి రవి ప్రత్యేక చొరవ చూపి విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందుతూ చదువులో ఆటపాటల్లో జిల్లా రాష్ట్రస్థాయికి వెళుతున్నారు. జిల్లా స్థాయికి సెలెక్ట్ అయిన హన్సిక ను ప్రిన్సిపల్ సుంకరి రవి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు ప్రదీప, నాగజ్యోతి, అశోక్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అరెస్టులకు భయపడేదిలేదు...!

### బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్...!

**సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభాలకు కేంద్రంగా మారిపోయాయి...!**

**బిజెపి మండల ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి...!**




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారాయని బీజేపీ నవాబ్ పేట్ మండల ఇంచార్జ్ రామకృష్ణ రెడ్డి అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రం నుండి ఎస్సీ ఎస్టీ, బీసీ గురుకులాల్లో నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా హైదరాబాదులో డి.డి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న బీజేపీ నాయకులను నవాబ్ పేట్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల ఇన్చార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి తన దగ్గర హెూం, సాంఘిక సంక్షేమం, విద్య, మున్సిపల్ లాంటి ముఖ్యమైన శాఖలను తన దగ్గర పెట్టుకుని పాలనను గాలికొదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మెట్టికాయలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్యాలయంలో గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాసిరకమైన తిండి పెట్టడం వలన విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రశ్నిస్తే ముందస్తు అరెస్ట్ లు చేసి ప్రశ్నించే గొంతులను నొక్కి ఉద్యమన్ని ఆపలేరని చెప్పారు.ఈ అరెస్ట్ లో బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ సింగాపురం రమేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్, కోశాధికారి శేఖర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వేణుగోపాల్, లక్ష్మణ్,మహేందర్ రెడ్డి గార్లను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

# ఇంకెన్నాళ్లు బేస్మెంట్‌కే పరిమితం..?

**నత్త నడకన భవన నిర్మాణ పనులు...!**

**పది లక్షలు ఖర్చు చేసినా ఒక్క రూపాయి రాలేదు..!**

**కాంట్రాక్టర్ సురేష్..!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని ఎర్రగడ్డ తండా (అత్కూర్ తండా) గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల భవనం పనులు నత్త నడకగా సాగుతున్నాయి.పాత పాఠశాల భవనం మరమ్మతుల కారణంగా నూతన భవనం నిర్మించేందుకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ ఏండ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయలేదు. దీంతో పాఠశాల భవన నిర్మాణం బేస్మిట్,పిల్లార్ల వరకే నిలిపోయింది. ఎర్రగడ్డ తండా (అత్కూరు తండా) ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం పనుల్లో జాప్యం జరగడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఆత్కూర్ తండా (ఎర్రగడ్డ తండా)లో ఉన్న ఓ పురాతన కమిటీ హాల్‌లో విద్యార్థులకు తాత్కాలికంగా పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాల భవనం మరమ్మతులకు గురి కావడంతో నాడు ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనం నిర్మించేందుకు సుమారు రూ.30 లక్షలు నిధులు మంజూరు చేశారు. అయినా కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణా..?లేక మరేదైనా కారణమో గాని పాఠశాల పనులు మాత్రం బేస్మిట్, పిల్లర్ల వరకే ఆగిపోయాయి. దీంతో విద్యార్థులు విద్య అభ్యసించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిలిచిపోయిన ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం పనులు ముందుకు సాగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.



**పది లక్షలు ఖర్చు చేసినా ఒక్క రూపాయి రాలేదు..!: కాంట్రాక్టర్ సురేశ్...!**

నూతన పాఠశాల భవన నిర్మాణం పనులు చేపట్టడానికి నాటి ప్రభుత్వం రూ.30 లక్షలు కేటాయించింది. బేస్మిట్, పిల్లర్స్ వరకు రూ.10 లక్షలు ఖర్చు చేసిన. ఇప్పటిదాకా ఒక్క రూపాయి బిల్లు రాలేదు. అందుకే పెట్టుబడికి పైసలు లేకపోవడంతో చేసేదేమీలేక పాఠశాల భవన నిర్మాణ పనులు ఆపేసిన. ఇప్పటికైనా ప్రాజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల భవన నిర్మాణ పనులు ముందుకు సాగడానికి నిధులను మంజూరు చేయాలని కాంట్రాక్టర్ సురేశ్ కోరుతున్నారు.



# ఒక్క నెలలో రూ.3,617 కోట్ల ఇళ్ల అమ్మకాలు

హైదరాబాద్‌లో అక్టోబర్ నెలలో ఇళ్ల అమ్మకాలు పెరిగినట్లు నైట్‌ఫ్రాంక్ నివేదించింది. మొత్తం 5,894 ఇళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ నమోదైనట్లు పేర్కొంది. వాటి విలువ సమారు రూ.3,617 కోట్లు ఉంటుందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ప్రైమరీ, సెకండరీ రియల్ ఎస్టేట్ మార్కెట్లను పరిగణనలోకి తీసుకొని ఈ రిపోర్ట్ తయారు చేసినట్లు నైట్‌ఫ్రాంక్ తెలిపింది. హైదరాబాద్‌లో అక్టోబర్ 2024లో మొత్తం రూ.3,617 కోట్ల ఇళ్లు అ?మ్మకాలు జరిగాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 14%, ఈ ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 28% వృద్ధి కనబరిచింది. అక్టోబర్‌లో మొత్తం 5,894 యూనిట్ల ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇది ఏడాదివారీగా 2%, నెలవారీగా 20% పెరుగుదల నమోదు చేసింది. సెప్టెంబర్ 17-అక్టోబర్ 2, 2024 తర్వాత రిజిస్ట్రేషన్లు పుంజుకున్నాయి. హైదరాబాద్‌లో రూ.50 లక్షల లోపు విలువ చేసే ఆస్తుల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరుగుతుంటాయి. కానీ ఇటీవల రూ .ఒక కోటి లేదా అంతకంటే ఎక్కువ ధర కలిగిన గృహాల అమ్మకాలు పెరుగుతున్నాయి. ప్రీమియం ఇళ్ల విక్రయాల వాటా అక్టోబర్ 2024లో 10% నుంచి 14%కి పెరిగింది. రూ.కోటి పైబడిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏడాది ప్రాతిపదికన 36 శాతం పెరిగాయి.

# మిర్యాలగూడ బహిరంగ సభను జయప్రదం చేయండి: సీపీఎం





**నల్గొండ, క్రైమ్ మిర్రర్ :** సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి సలీం, సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఎం నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీలను మరియు సిమెంట్ రోడ్డు లో స్వర్ణకారులను వేరువేరుగా కలిసి కరపత్రం పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు మూడు సంవత్సరాల వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా రద్దు చేసిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొంగ చాటుగా అమలు చేయడానికి కుట్టలు పన్నుతుందని ఆరోపించారు. రైతాంగం గిట్టుబాటు ధర కోసం కార్మికులు కనీస వేతనాలు అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తున్నారని వారికి మద్దతుగా సిపిఎం ప్రజా ఉద్యమాలు చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడలో బహిరంగ సభ జరుగుతుందని నల్గొండ పట్టణము నుండి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పాక లింగయ్య, శాఖ కార్యదర్శి కన్నె కంటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పెనుగొండ రాంబాబు, సభ్యులు కారింగు రవి, చంద్రయ్య, వీరబాబు కన్నెకంటి ప్రసాద్, వెంకన్న కొల్లోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# ఫైబర్ టెక్‌లో లక్ష కొలువులు..

### 2029 నాటికి 76 బిలియన్ డాలర్లకు టెలికం మార్కెట్

### వచ్చే అయిదేళ్లపై టీమ్‌లీజ్ అంచనాలు

ముంబై: బ్రాడ్‌బ్యాండ్, 5జీ నెట్‌వర్క్ సహా డిజిటల్ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వచ్చే అయిదేళ్లలో ఫైబర్ టెక్నాలజీ విభాగంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ఫైబర్ ఇన్‌స్టాలేషన్, మెయింటెనెన్స్, రిపేర్ సెగ్మెంట్లలో కొత్తగా లక్ష ఉద్యోగాలు రానున్నాయి. టీమ్‌లీజ్ సర్వీసెస్ చీఫ్ స్ట్రాటెజీ ఆఫీసర్ పి. సుబ్బురత్నం ఈ విషయాలు వెల్లడించారు. 2024లో దేశీయంగా టెలికం మార్కెట్ 48.61 బిలియన్ డాలర్లుగా ఉండగా ఏటా 9.40 శాతం వార్షిక వృద్ధి రేటుతో 2029 నాటికి 76.16 బిలియన్ డాలర్లకు చేరే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. 2023 నాటికి దేశవ్యాప్తంగా 7 లక్షల కిలోమీటర్ల మేర ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయడం పూర్తయిందని, డిజిటల్ మౌలిక సదుపాయాలు విస్తరించడానికి ఇది గణనీయంగా ఉపయోగపడిందని వివరించారు. అసాధారణమైన స్పీడ్, తక్కువ లేటెన్సీ, మరింత మెరుగైన కనెక్టివిటీని అందిస్తూ 2030 నాటికి 5జీ టెక్నాలజీ మరింతగా విస్తరించనుందని సుబ్బురత్నం చెప్పారు. 'ప్రభుత్వం, టెలికం సంస్థలు ఫైబర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణపై దృష్టి పెడుతుండటంతో ఫైబర్ టెక్నీషియన్లకు డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో కొత్తగా సుమారు లక్ష ఉద్యోగావకాశాలు రానున్నాయి' అని సుబ్బురత్నం చెప్పారు. ప్రస్తుతం దేశీయంగా ఫైబర్ టెక్నీషియన్ల సంఖ్య సుమారు 5 లక్షల పైగా ఉన్నట్లు అంచనా. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టి పెట్టే టెలికం, ఐటీ, నిర్మాణ, తయారీ తదితర రంగాల్లో ఫైబర్ సాంకేతిక నిపుణుల అవసరం ఉంటుంది. ఫైబర్ ఇంజనీర్లు, ఫైబర్ టెర్మినేషన్ ఎక్విప్‌మెంట్ టెక్నీషియన్లు, ఇన్‌స్టాలేషన్.. రిపేరు, ఫాల్ట్ రిజల్యూషన్ టీమ్, ఫైబర్ సెల్‌సైట్ ఇంజనీర్లు, ఫీల్డ్ టెక్నీషియన్లు మొదలైన వర్గాలకు డిమాండ్ నెలకొనవచ్చని సుబ్బురత్నం చెప్పారు. అయితే, అట్రిషన్ రేటు అధిక స్థాయిలో వార్షికంగా 35%-%40%గా ఉంటోందన్నారు. సుదీర్ఘ పనిగంటలు, వేతనాల పెంపు చాలా తక్కువగా ఉండటం, ఉద్యోగులను ఇతర సంస్థలను ఎగరేసుకు పోతుండటం తదితర అంశాలు కారణమని వివరించారు.

# ప్రభుత్వ నిర్ణయం.. వొడాఫోన్ ఐడియాకు భారీగా ఊరట

న్యూఢిల్లీ: గత స్పెక్ట్రం కొనుగోళ్లకు సంబంధించి బ్యాంక్ గ్యారంటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించడం వల్ల టెల్కోలపై గణనీయంగా ఆర్థిక భారం తగ్గుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ సీవోఏఐ తెలిపింది. దీనితో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు, టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేసుకోవడానికి నిధుల లభ్యత మెరుగుపడుతుందని పేర్కొంది. 2022కి ముందు నిర్వహించిన వేలంలో కొనుగోలు చేసిన స్పెక్ట్రంనకు సంబంధించి టెలికం సంస్థలు బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలన్న నిబంధన నుంచి మినహాయింపునిచ్చే ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. దీనితో ప్రధానంగా వొడాఫోన్ ఐడియాకు భారీగా ఊరట లభించనుంది. వొడాఫోన్ ఐడియా రూ. 24,747 కోట్ల బ్యాంకు గ్యారంటీ సమర్పించాల్సి ఉండగా, దానికి గడువు కూడా ముగిసిపోయింది. అటు భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోకి కూడా ఊరట లభిస్తుంది.

# భారత్‌లో ప్లాంట్లు పెట్టండి

### ఫ్రాన్స్ ఏవియేషన్ సంస్థలకు కేంద్ర మంత్రి గోయల్ ఆహ్వానం





న్యూఢిల్లీ: భారత్‌లో తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని ఫ్రాన్స్ ఏవియేషన్ సంస్థలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియుష్ గోయల్ కోరారు. విమానాశ్రయాలు, అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయదల్చుకునే సంస్థలకు అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రపంచ మార్కెట్ల కోసం ఉత్పత్తులను తయారు చేసేలా రక్షణ రంగంలో భారత్, ఫ్రాన్స్ కంపెనీలు కలిసి పని చేయొచ్చని మంత్రి తెలిపారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ తదితర విభాగాల్లో భారత సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకోవచ్చని గోయల్ వివరించారు. ఫ్రెంచ్ ఫారిన్ ట్రేడ్ అడ్వైజర్లకు సంబంధించిన ఆసియా%-%పసిఫిక్ ఫోరంలో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశీ విమానయాన సంస్థలు 1,500 పైచిలుకు విమానాలకు ఆర్డర్లివ్వగా అందులో సింహభాగం వాటా ఫ్రాన్స్ కంపెనీ ఎయిర్‌బస్‌కి లభించాయి. భారత్‌లో సుమారు 750 ఫ్రెంచ్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తుండగా, 75 భారతీయ కంపెనీలు ఫ్రాన్స్‌లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇరు దేశాల మధఅయ 2023%-%24లో 15 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం నమోదైంది. భారత్ ఎగుమతులు 7 బిలియన్ డాలర్లుగా ఉండగా, దిగుమతులు 8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

# పిల్లల కంటెంట్‌లో అసభ్య యాడ్స్..

### లోకల్‌సర్కిల్స్ సర్వేలో మెజారిటీ తల్లిదండ్రులు వెల్లడి

### నిబంధనలు ఉల్లంఘిస్తే భారీగా జరిమానా విధించాలని అభిప్రాయం



న్యూఢిల్లీ: పిల్లలు సహా అన్ని వర్గాలకు అనువైనదిగా మార్క్ చేసిన కంటెంట్‌లో తరచుగా అసభ్య ప్రకటనలు వస్తున్నాయని ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం లోకల్‌సర్కిల్స్ సర్వే నివేదికలో వెల్లడైంది. సర్వేలో పాల్గొన్న వారిలో 60 శాతం మంది తల్లిదండ్రులు ఈ విషయం తెలిపారు. గత మూడేళ్లుగా గ్యాంబ్లింగ్/గేమింగ్, లోదుస్తులు, సెక్సువల్ వెల్‌నెస్‌కి సంబంధించిన ప్రకటనలు ఎక్కువగా కనిపిస్తున్నట్లు వివరించారు. పిల్లలకు అనువైనదిగా పేర్కొన్న కంటెంట్‌లో గ్యాంబ్లింగ్/గేమింగ్ (ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా) సంబంధ ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయని 41 శాతం మంది తెలిపారు. లోదుస్తుల ప్రకటనలు తరచుగా ఉంటున్నాయని 35 శాతం మంది, సెక్సువల్ వెల్‌నెస్ యాడ్స్ ఉంటున్నాయని 29 శాతం మంది, మద్యం .. పొగాకు సంబంధ ప్రకటనలు ఉంటున్నాయని 24 శాతం మంది పేర్కొన్నారు. వయస్సుకు తగని ప్రకటనలు ప్రసారం చేస్తే నిబంధనల ఉల్లంఘునకు గాను ప్రభుత్వం భారీగా జరిమానాలు విధించాలని 88 శాతం మంది పేరెంట్స్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో చాలా మంది పిల్లలు తమ తల్లిదండ్రుల డివైజ్‌నే ఉపయోగిస్తారు కాబట్టి .. డివైజ్ ఓనర్ ప్రొఫైల్‌ను బట్టి కాకుండా లైవ్‌లో ప్రసారమవుతున్న కంటెంట్ ప్రకారం ప్రకటనలు ఉండేలా ఆయా ప్లాట్‌ఫాంలు, ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని లోకల్‌సర్కిల్స్ వ్యవస్థాపకుడు సచిన్ తపారియా తెలిపారు. 10,698 మంది ఈ సర్వేలో పాల్గొన్నారు. వివిధ ప్రశ్నలకు దేశవ్యాప్తంగా 305 జిల్లాల నుంచి 30,000 పైచిలుకు సమాధానాలు వచ్చాయి.

# హెచ్‌సీఎల్ నుంచి డేటా ట్రస్ట్ షీల్డ్

న్యూఢిల్లీ: ఐటీ రంగ సంస్థ హెచ్‌సీఎల్‌టెక్ తాజాగా యూఎస్‌కు చెందిన చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ సహకారంతో డేటా ట్రస్ట్ షీల్డ్ పేరుతో ఎంటర్‌ప్రైస్ డేటా సెక్యూరిటీ సర్వీసులను ప్రారంభించింది. క్లౌడ్ వ్యవస్థలో సున్నిత సమాచార రక్షణను ఇది మెరుగుపరుస్తుందని కంపెనీ తెలిపింది. ఇంటెల్ ట్రస్ట్ డొమైన్ ఎక్స్‌టెన్షన్స్ (ఇంటెల్ టీడీఎక్స్), ఇంటెల్ ట్రస్ట్ అథారిటీ వంటి విశ్వసనీయ సాధనాలను ఉపయోగించడం ద్వారా క్లౌడ్ కార్యకలాపాల సమయంలో సున్నిత సమాచారాన్ని భద్రపరచడానికి డేటా ట్రస్ట్ షీల్డ్ రూపొందించినట్టు వివరించింది. ఈ సొల్యూషన్ గూగుల్ క్లౌడ్‌లో పరీక్షించామని, భవిష్యత్తులో ఇతర భారీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లతో అనుసంధానిస్తామని కంపెనీ తెలిపింది.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# భారత్ X పాకిస్తాన్

దుబాయ్: ఆసియా కప్ అండర్-19 వన్డే క్రికెట్ టోర్నీలో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. యూఏఈలో జరుగుతున్న ఈ టోర్నీలో నేడు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో యువ భారత జట్టు తలపడుతుంది. ఉదయం గం. 10:30 నుంచి జరిగే ఈ మ్యాచ్‌ను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. గ్రూప్ 'ఎ'లో భాగంగా జరగనున్న ఈ లీగ్ పోరులో శుభారంభం చేయాలని మొహమ్మద్ అమాన్ సారథ్యంలోని భారత జట్టు భావిస్తోంది. ఇప్పటి వరకు 10 సార్లు జరిగిన ఈ టోర్నీలో ఎనిమిదిసార్లు విజేతగా నిలిచిన యువ భారత్... ఈసారి కూడా టైటిల్ నెగ్గాలనే లక్ష్యంతో ఉంది. ఇటీవల ఐపీఎల్ మెగా వేలంలో రూ.1.10 కోట్లకు అమ్ముడుపోయిన 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి నిలవనుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో అఫ్గానిస్తాన్‌పై బంగ్లాదేశ్‌బీ నేపాల్ జట్టుపై శ్రీలంక విజయం సాధించాయి.






# హరియాణా స్టీలర్స్ దూకుడు

## తమిళ్ తలైవాస్‌పై ఘనవిజయం

నోయిడా: ప్రొ కబడ్డీ లీగ్‌లో హరియాణా స్టీలర్స్ జోరు కొనసాగుతోంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్న హరియాణా స్టీలర్స్... లీగ్‌లో వరుసగా నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది. శుక్రవారం జరిగిన పోరులో హరియాణా స్టీలర్స్ 42%-%30తో తమిళ్ తలైవాస్‌పై గెలుపొందింది. మ్యాచ్ ఆరంభం నుంచి పూర్తి ఆధిపత్యం కనబర్చిన స్టీలర్స్ ఓవరాల్‌గా 23 రెయిడ్ పాయింట్లు, 13 ట్యాకిల్ పాయింట్లు సాధించింది. ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేయడం ద్వారా మరో నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. స్టీలర్స్ తరఫున వినయ్ (9 పాయింట్లు), నవీన్ (6 పాయింట్లు), రాహుల్ (6 పాయింట్లు) రాణించారు. తలైవాస్ తరఫున మోయిన్ 11 పాయింట్లతో ఒంటరి పోరాటం చేశాడు. లీగ్‌లో ఇప్పటి వరకు 15 మ్యాచ్‌లాడిన స్టీలర్స్ 12 విజయాలు, 3 పరాజయాలతో 61 పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. 14 మ్యాచ్‌లాడిన తలైవాస్ 5 విజయాలు, 8 పరాజయాలు, ఒక 'టై'తో 33 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది. మరో మ్యాచ్‌లో పుణేరి పల్టన్ 34%-%33తో గుజరాత్ జెయింట్స్‌పై గెలిచింది. పల్టన్ తరఫున ఆకాశ్ షిండే 12 పాయింట్లతో అదరగొట్టగా... గుజరాత్ జెయింట్స్ తరఫున గుమన్ సింగ్ 16 పాయింట్లతో పోరాడినా లాభం లేకపోయింది. తాజా సీజన్‌లో 15 మ్యాచ్‌లాడి 7 విజయాలు, 5 పరాజయాలు, 3 'టై'లతో 47 పాయింట్లతో పల్టన్ మూడో స్థానానికి ఎగబాకింది. నేడు జరిగే మ్యాచ్‌ల్లో పట్నా పైరేట్స్‌తో బెంగళూరు బుల్స్ (రాత్రి 8 గంటలకు), జైపూర్ పింక్ పాంథర్స్‌తో తెలుగు టైటాన్స్ (రాత్రి 9 గంటలకు) తలపడతాయి.

## సంపాదనలో టాప్.. విరాట్ కోహ్లిని దాటేసిన రిషబ్ పంత్

ఐపీఎల్-2025 మెగా వేలం భారత క్రికెటర్లను ఓవర్‌నైట్‌లో కోటీశ్వరులగా మార్చేసింది. ఇటీవల జెడ్డా వేదికగా జరిగిన ఈ క్యాష్‌రిచ్ మెగా వేలంలో టీమిండియా క్రికెటర్లపై కాసుల వర్షం కురిసింది. స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ రూ. 27 కోట్లకు అమ్ముడుపోయి ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు.ఈ వేలంలో రిషబ్‌ను లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. పంత్ తర్వాత అత్యంత ఎక్కువ ధర పలికిన ఆటగాళ్లగా శ్రేయస్ అయ్యర్(రూ. 26.75 కోట్లు), వెంకటేష్ అయ్యర్(రూ.23.75) నిలిచారు. మరోవైపు రిటెన్షన్ జాబితాలో అత్యధిక ధర దక్కించుకున్న భారత ఆటగాడిగా కోహ్లి నిలిచాడు. అతడిని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ. 21 కోట్లకు రిటైన్ చేసుకుంది.అయితే ఆటగాళ్ల ఐపీఎల్ జీతాలు ఖారారు కావడంతో రిషబ్ పంత్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. క్రికెట్ ఒప్పందాల ద్వారా అత్యధికంగా సంపాదిస్తున్న భారత ఆటగాడిగా పంత్ నిలిచాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లిని పంత్ అధిగమించాడు.

# 'హైబ్రిడ్' మోడల్‌కు అంగీకరించాల్సిందే!

## లేదంటే టోర్నీ మొత్తాన్ని పాకిస్తాన్ నుంచి తరలిస్తాం .. పీసీబీకి ఐసీసీ హెచ్చరిక

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై 'హైబ్రిడ్ మోడల్'కు అంగీకరించబోమని మంకు పట్టు ప్రదర్శిస్తున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) హెచ్చరిక జారీ చేసింది. వెంటనే ఈ ప్రతిపాదనకు అంగీకరించాలని... లేదంటే టోర్నీని పూర్తిగా పాకిస్తాన్ నుంచి తరలిస్తామని స్పష్టం చేసింది. దీంతో పాటు పాకిస్తాన్ జట్టు కూడా ఆడకుండా టోర్నీని జరుపుతామని కూడా తేల్చేసింది. చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు సంబంధించి శుక్రవారం వర్చువల్‌గా జరిగిన సమావేశం 15 నిమిషాల్లోపే ముగిసింది! ఇందులో ఎలాంటి ఫలితం రాకపోయినా, తాము చెప్పినట్లు చేస్తేనే శనివారం సమావేశం కొనసాగుతుందని కూడా ఐసీసీ పాక్‌కు చెప్పేసింది. దుబాయ్‌లోనే ఉన్న పీసీబీ అధ్యక్షుడు మొహసిన్ నక్వీ ఇందులో ప్రత్యక్షంగా పాల్గొనగా, మిగతా దేశాల బోర్డు సభ్యులంతా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చారు. ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్క్‌లే గైర్హాజరు కావడంతో డిప్యూటీ చైర్మన్ ఇమ్రాన్ ఖాజా నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. భారత్ మ్యాచ్‌లను మరో దేశంలో నిర్వహిస్తూ ఇతర మ్యాచ్‌లన్నీ పాకిస్తాన్‌లో జరిపేలా ప్రతిపాదిస్తున్న 'హైబ్రిడ్' మోడల్‌ను పీసీబీ ఇక్కడా తిరస్కరించింది. దీనికి ఎట్టి పరిస్థితిల్లోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. పాక్ పరిస్థితిపై వివిధ దేశాలకు సానుభూతి ఉన్నా... ప్రస్తుత స్థితిలో 'హైబ్రిడ్' మోడల్‌కు మించి మరో ప్రత్యామ్నాయం లేదని అందరూ అంగీకరించారు.

దీనిని అమలు చేస్తే భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ యూఏఈలో జరుగుతాయి. 'భారత జట్టు టోర్నీ లో లేకపోతే ఏ ప్రసారకర్త అయినా ఐసీసీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వడు. ఈ విషయం పాక్‌కూ తెలుసు. కాబట్టి వెంటనే అంగీకరిస్తే శనివారం తుది నిర్ణయం వెలువడవచ్చు' అని సమావేశంలో పాల్గొన్న సభ్యుడొకరు వెల్లడించారు.

టోర్నీ పాక్ దాటి వెళితే ఆతిథ్య హక్కుల కోసం ఐసీసీ ఇచ్చే 6 మిలియన్ డాలర్లతోపాటు టోర్నీ ద్వారా వచ్చే ఆదాయం కూడా పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. చాంపియన్స్ ట్రోఫీ 2025లో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగాల్సి ఉంది.






# గుకేశ్, లిరెన్ నాలుగో గేమ్ 'డ్రా'

సింగపూర్ సిటీ: భారత గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్... డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్‌కు ప్రతీ రౌండ్‌లోనూ గట్టి పోటీనే ఇస్తున్నాడు. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సమరంలో భాగంగా శుక్రవారం భారత్, చైనా ప్రత్యర్థుల మధ్య పోటాపోటీగా సాగిన నాలుగో రౌండ్ గేమ్ 'డ్రా'గా ముగిసింది. నల్లపావులతో బరిలోకి దిగిన భారత టీనేజ్ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ ఎత్తులకు డిఫెండింగ్ చాంపియన్ తడబడ్డాడు. 32 ఏళ్ల లిరెన్ పైఎత్తులకు దీటైన సమాధానం ఇవ్వడంతో చివరకు 42 ఎత్తుల తర్వాత ఫలితం వచ్చే అవకాశం లేకపోవడంతో ఇద్దరు 'డ్రా'కు అంగీకరించారు. తొలి గేమ్‌లో ఓడిన గుకేశ్ రెండో గేమ్‌ను 'డ్రా' చేసుకున్నాడు. తిరిగి మూడో రౌండ్లో సత్తా చాటుకున్న 18 ఏళ్ల ఈ భారత ఆటగాడు... చైనా గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించాడు. తాజాగా నాలుగో రౌండ్ గేమ్ 'డ్రా'గా ముగియడంతో ఇద్దరు 2%-%2 పాయింట్లతో సమఉజ్జీలుగా నిలిచారు. ఇంకా 10 గేమ్‌లు మిగిలిఉన్న ఈ చాంపియన్‌షిప్‌లో ముందుగా ఎవరైతే 7.5 పాయింట్లు సాధిస్తారో వారే విజేతగా నిలుస్తారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

## పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

# పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఆందోళనలు

## సోమవారానికి సమావేశాలు వాయిదా

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

# బిర్సా ముండా ముని మనవడు రోడ్డు ప్రమాదంలో మృతి



**రాంచీ, (క్రైమ్ మిర్రర్):** ఆదివాసీల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు బిర్సా ముండా ముని మనవడు మంగల్ ముండా శుక్రవారం మృతిచెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. మంగల్ ముండా వయసు 45 ఏళ్లు. అర్ధరాత్రి 12.30 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. రాంచీలో ఉన్న రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఆయన మృతిచెందారు. జార?ండ్‌లోని ఖుంతి జిల్లాలో జరిగిన ప్రమాదంలో.. వాహనం రూఫ్ మీద నుంచి మంగల్ ముండా కిందపడిపోయారు. నవంబర్ 25వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ అతనికి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించామని, కానీ సక్సెస్ కాలేకపోయినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ హీరన్ బిరువా తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, జార?ండ్ సీఎంవో.. రిమ్స్ ఆస్పత్రితో టచ్‌లో ఉన్నారు.

# వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి.

# పేదల బియ్యం స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ



**కాకినాడ (క్రైమ్ మిర్రర్):** కాకినాడ ఓడ రేవు నుంచి బుధవారం పెద్దమొత్తంలో పేదల రేషన్ బియ్యం తరలింపు వ్యవహారం అలజడి రేపింది. యాంకరేజీ పోర్ట్ నుంచి పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 టన్నుల బియ్యంతో పాటు అదే పోర్టులో మరో నౌకలోకి బియ్యం ఎక్కించేందుకు వెళ్తున్న బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గుర్తించారు. మొత్తంగా ఆ బియ్యం విలువ 6 కోట్ల 64 లక్షల 60 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం (పీడీఎస్) అడ్డదారిన కాకినాడ పోర్టు ద్వారా తరలిపోతోందని జిల్లా కలెక్టర్‌కు పక్కాగా సమాచారం వచ్చింది. వెంటనే ఆయన బార్జ్‌లు నిలిపే ప్రాంతం నుంచి పోలీస్, పోర్ట్, మెరైన్, రెవెన్యూ పౌర సరఫరాల బృందంతో కలిసి ఐదు నాటికల్ మైళ్ల (సుమారు తొమ్మిది కిలోమీటర్ల) దూరం సముద్రంలో ప్రయాణించి స్టెల్లా ఎల్ నౌక వద్దకు చేరుకున్నారు. ఆ నౌక పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. సుమారు 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న ఈ నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడ్ కాగా అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం అని గుర్తించారు. నౌకలోని ఐదు కంపార్ట్‌మెంట్లలో ఉన్న బియ్యం నమూనాలను అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు.


రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల కిందట జరిపిన తనిఖీల్లో సీజ్ చేసిన బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారెంటీతో విడుదల చేశారు. ఇప్పుడు పట్టుకున్న బియ్యం నిల్వలు అప్పటివేనా? లేదా లెక్కలోకి ఎక్కని వేరే నిల్వలా? అనే దానిని అధికారులు పరిశీలిస్తున్నారు. నౌకలో ఉన్న 640 టన్నుల బియ్యానికి సంబంధించి 22 ఎగుమతి కంపెనీల రశీదులు ఉన్నాయి. బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యం మరో రెండు కంపెనీలకు చెందినదిగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, పట్టుబడిన బియ్యం ఇంకా సీజ్ చేయలేదు. ఆ బియ్యం రశీదులు తనిఖీ చేస్తున్నారు. తనిఖీలు పూర్తయ్యాక నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. పేదల బియ్యం స్మగ్లింగ్‌కు కాకినాడ కేంద్రంగా మారినట్లు తమ ప్రభుత్వం మొదట్లోనే గుర్తించింది. అందుకే అక్కడి బియ్యం రవాణా కార్యకలాపాలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బియ్యం విషయం తెలపగానే స్పష్టమైన ఆదేశాలు చ్చారు. కాకినాడ పోర్టులో ఇకపై కూడా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని మంత్రి నాదెళ్ల మనోహర్ అంటున్నారు. కాగా, చిన్న జలమార్గంలోనే ఓ బార్జ్ ఉంచి.. అక్కడి నుంచే బియ్యం బస్తాలు లోడ్ చేసి షిప్ వద్దకు తీసుకెళ్తున్నారు. పోర్టు నుంచి లోడింగ్ జరగడం లేదు. అంటే, గతంలో ఏ స్థాయిలో బియ్యం అక్రమ రవాణా జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం అంటోంది. బియ్యం స్మగ్లింగ్‌పై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ప్రకటించింది.

# ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు

## రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం : ఏక్‌నాథ్ షిండే



**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.



## నేడు అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన

**అనంతపురం,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బొమ్మనహాల్ మండలం నేమకల్లు ఇందిరమ్మ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్వయంగా ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీలో భాగస్వాములవుతున్నారు. రచ్చబండ తరహాలో నేమకల్లు గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి సమావేశమౌతారు. శనివారం ఉదయం 11 గంటలకు: తాడేపల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన విజయవాడ విమానాశ్రయానికి బయలుదేరుతారు. 11.40: విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12.25 గంటలకు బెంగళూరు విమానాశ్రయానికి చేరుకుంటారు. 12.45: బెంగళూరు విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.45 గంటల నుంచి 12.50 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకూ విశ్రాంతి తీసుకుంటారు. 1.20 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.25 గంటలకు నేమకల్లు ఇందిరమ్మ కాలనీకి చేరుకుంటారు. 1.25 గంటల నుంచి 1.55 గంటల వరకూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. 1.55 గంటల నుంచి 2.00 గంటల వరకూ నేమకల్లులోని ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. ఆ తరువాత 3.05 గంటల వరకూ స్థానిక ప్రజలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.10 గంటలకు నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకొని 3.15 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 3.45 గంటలకు హెలికాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరుతారు.

# విద్యావ్యవస్థపై మంత్రి నారాలోకేశ్ కొత్త నిర్ణయం



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 7న తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ శుక్రవారం లేఖను విడుదల చేశారు. విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా సమావేశం ఉండనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరుగనుందని తెలిపారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు.

# అప్పుడు ఇప్పుడు.. సేమ్ సీన్ రిపీట్

అల్లు అర్జున్ 'పుష్ప 2' మరికొన్ని రోజుల్లో రిలీజ్ కానుంది. ఇప్పటికే సెన్సార్ పూర్తి కాగా.. చివరి దశ ప్రమోషన్లలో టీమ్ అంతా ఫుల్ హడావుడిగా ఉంది. ఇలాంటి టైంలో బన్నీకి ఎప్పటిలానే క్యూట్ అండ్ స్వీట్ గిఫ్ట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. గతంలో పుష్ప తొలి భాగం రిలీజ్ టైంలో ఇచ్చినట్లే ఇప్పుడు మళ్లీ సీన్ రిపీట్ చేశాడు. తన సొంత 'రౌడీ' బ్రాండ్ కలెక్షన్స్ నుంచి అల్లు అర్జున్‌కి ఇప్పటికే పలుమార్లు విజయ్ దేవరకొండ డ్రస్సులు ఇచ్చాడు. ఇప్పుడు



బన్నీ కోసం మరో బహుమతి పంపాడు. 'పుష్ప' పేరుతో ఉన్న టీ షర్ట్‌లను ఇచ్చాడు. దీంతో వాటిని ఫొటో తీసిన అల్లు అర్జున్.. తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు థ్యాంక్యూ' అని బన్నీ రాసుకొచ్చాడు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయి' అని విజయ్ రిప్లై ఇచ్చాడు. డిసెంబరు 5న వరల్డ్ వైడ్ రిలీజ్ కానున్న 'పుష్ప 2'పై భారీ అంచనాలే ఉన్నాయి. రూ.1000 కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ అనే టాక్ నడుస్తోంది. ఇందుకు తగ్గట్లే పాట్నా, చెన్నై, కోచిలో భారీ స్థాయిలో ఈవెంట్స్ పెట్టారు. ముంబైలో శుక్రవారం ప్రెస్‌మీట్ జరగనుంది. డిసెంబరు 1న బెంగళూరులో ఈవెంట్ ఉంది. మరి హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఉందా లేదా అనేది ప్రస్తుతానికి సందేహంగా ఉంది.





# అఖిల్ వివాహం ఎప్పుడో చెప్పేసిన నాగార్జున

యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో ఈనెల 26న ఘనంగా జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో అక్కినేని అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. ఇప్పుడు వీరి వివాహం ఎప్పుడు ఉంటుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం శోభితతో డిసెంబర్ 4వ తేదీన అంగరంగ వైభవంగా జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అఖిల్, నాగ చైతన్య పెళ్లిళ్లు ఒకేసారి చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై నాగార్జున తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఇద్దరి వివాహాలకు కొంత సమయం ఉంటుందని స్పష్టం చేశారు. అఖిల్ వివాహం వచ్చే ఏడాది ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'అఖిల్ విషయంలో నేను చాలా సంతోషంగా ఉన్నాను. అతనికి కాబోయే భార్య జైనబ్ ఒక మంచి, అందమైన అమ్మాయి. వారు ఇద్దరూ తమ జీవితాలను కలిసి గడపాలని నిర్ణయించుకున్నారు. అందుకు మేమంతా సంతోషిస్తున్నాం. వీరి వివాహం 2025లో జరుగుతుంది' అని ఓ ఇంటర్వ్యూలో నాగార్జున వివరించారు.

# పారడైజ్‌తో ప్రేక్షకుల ముందుకు నాని

## మోహన్‌బాబు, నానిల మధ్య రసవత్తర సన్నివేశాలు



సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న2. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్ లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. త్వరలోనే నాని సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడు. కాగా ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడట. అంతేకాదు మరో పాపులర్ తెలుగు యాక్టర్ కీ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఎవరా నటుడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మోహన్ బాబు-నాని పోరు ఎలా ఉండబోతున్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నాడట. భారీ స్థాయిలో రాబోతున్న ఈ సినిమా హీరోయిన్, ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# ఆ ట్యాగ్ ఇచ్చింది

## బన్నీ సంచలన కామెంట్స్



'పుష్ప-2 ది రూల్' మూవీ ప్రమోషన్స్ యమా జోరుగా సాగుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూసేందుకు అంతా సిద్ధమవ్వండి అంటూ చిత్రయూనిట్ సైతం చెబుతోంది. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవడమే కాకుండా.. మరిన్ని అవార్డులను తెచ్చిపెడుతుందని అంతా భావిస్తున్నారు. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మాతలు. డిసెంబరు 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఇప్పటికే బీహార్‌లోని పాట్నాలో జరిగిన 'పుష్ప-2' ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలవగా.. చెన్నైలో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు మేకర్స్. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఐకాన్ స్టార్ కోసం ఈ వేడుకకు భారీగా జనాలు తరలి రావడం విశేషం. ఇక ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. థ్యాంక్యూ కేరళ. మీ అడాప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేను. గత 20 ఏళ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. నా సినిమా కోసం మీరు మూడేళ్లుగా వెయిట్ చేస్తున్నారని తెలుసు. తప్పకుండా ఇక నుంచి తొందరగా సినిమాలు చేస్తాను. ఈ సినిమాలో రష్మికా తన నటనతో మెప్పిస్తుంది. రష్మికతో పనిచేయడం ఎంతో కంఫర్ట్‌గా అనిపించింది. సుకుమార్ నా కెరీర్‌లో 'ఆర్య'ను ఇచ్చాడు. 'ఆర్య' చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్ అయ్యింది. దర్శకుడు సుకుమార్ వల్లే నేను మీకు దగ్గరయ్యాను. నా కెరీర్‌లో దేవి శ్రీప్రసాద్ ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చాడు. నా చిత్రానికి పనిచేసిన మలయాళీ రైటర్స్ అందరికీ కూడా చాలా థ్యాంక్స్. మైత్రీ నవీన్, రవి, చెర్రీల సపోర్ట్ వల్ల ఈ సినిమా సాధ్యమైంది.



# టీం అందరినీ మిస్ అవుతున్నా: రష్మిక

పుష్ప-2' షూటింగ్‌ను గత సోమవారం రోజున ముగించిన విషయం తెలిసిందే. దాదాపు రెండు సంవత్సరాలుగా సాగిన షూటింగ్‌కు ఆ రోజు గుమ్మడికాయ కొట్టేశారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా షూటింగ్ తాలూకు జ్ఞాపకాలను తలచుకొని ఉద్వేగానికి గురైంది కథానాయిక రష్మిక మందన్న. షూటింగ్ చివరి రోజు ఇక తాను సెట్‌లోకి రాలేనని తెలిసి ఎమోషనల్‌గా ఫీలయ్యానని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొంది. 'నవంబర్ 25 నా జీవితంలో భావోద్వేగభరితమైన రోజు. షూటింగ్ చివరి రోజు అని తెలిసి చాలా బాధపడ్డాను. ఆఖరి రోజు ఓ స్పెషల్‌సాంగ్ షూట్ చేశాం. రాత్రి వరకూ సెట్‌లోనే ఉన్నా. గత ఐదేళ్లుగా ఈ టీమ్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా కాబట్టి అది సెట్‌లాగా అనిపించలేదు. అది నా ఇల్లులా మారింది. అప్పటివరకు సినిమా కోసం పడిన కష్టం, షూట్ సమయంలోని ఎన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. షూటింగ్ పూర్తయిందనే సంతోషం ఓ వైపు, సెట్‌ను విడిచిపోతున్నానే బాధ మరో వైపు..ఇలా ఎన్నో భావోద్వేగాలతో నా మనసు నిండిపోయింది. టీమ్ అందరిని మిస్ అవుతున్నాననే బాధతో ఒక్కసారిగా కన్నీళ్లొచ్చాయి. నేను చాలా రోజుల తర్వాత ఏడ్చాను. అలా ఎందుకు ఫీల్ అయ్యానో అర్థం కాలేదు. గొప్ప టీమ్‌తో పనిచేసినప్పుడు వారితో తెలియని అనుబంధం ఏర్పడుతుంది. ఆ ఫీలింగే నన్ను కదిలించింది' అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొంది.

# ధనుష్, ఐశ్వర్యలకు విడాకులు మంజూరు

తమిళ స్టార్ హీరో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్‌కు విడాకులు మంజూరయ్యాయి. ఈ జంటకు చెన్నై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ధనుష్-ఐశ్వర్య జంట తాము విడిపోతున్నట్లు 2022 జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ క్రమంలో విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా గతవారం కోర్టుకు హాజరయ్యారు. తాము కలిసి ఉండాలనుకోవడం లేదని.. విడిపోవాలనే నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు తుది విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. తాజాగా ఇద్దరికీ విడాకులు మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.